# 9

# స్థిరులైయుండుట ఎలా?

## (12వ అధ్యాయం)

గడిచిన కాలాన్ని పరిశీలిస్తే మనం కోల్పోయిన మనకు ప్రియమైన వాళ్ళు గుర్తుకువస్తారు. ఒక కుటుంబ సభ్యున్ని కోల్పోవడం దురదృష్టికర సంఘటనే! అయితే, క్రీస్తునందు ఇప్పుడు సోదర సోదరీల గురించి కూడా మనం దుఃఖించాలి. వారు ఒకప్పుడు సంఘంలో నమ్మకస్థులుగా ఉండినవారు పరలోక మార్గాన్ని ఆశ్రయించినవారు. కానీ, వారు ఇప్పుడు విశ్వాసులుగా ఉండలేదు. వారు తప్పిపోయి నిత్య నాశనం వైపు పరుగెత్తుతున్నారు. దేవుని కుటుంబంలోని విశ్వాసహీనత అనేది మన కుటుంబంలోని ఒకరి మరణం కంటే మరింత బాధకరమైనది.

అలాగే మనం ముందుకు కూడ చూద్దాము. రాబోవు కాలం ఏం తీసుకువస్తుంది? మన ఆత్మీయ కుటుంబంలో కొంతమంది తప్పిపోయిన విధంగా మనమూ తప్పిపోతామా?

హెబ్రీ పత్రిక వ్రాయబడినప్పుడు హెబ్రీ క్రైస్తవుల మనస్సుల్లోనున్న ప్రశ్న కూడా ఇదే! వారు తప్పిపోయే ప్రమాదంలో ఉన్నారు. వైరుల అగ్ని గుండముపై ఎగురుతున్న చిన్న సైన్యంలా వారున్నారు. వారు తప్పిపోకుండా విశ్వాసంలో స్థిరులైయుండుటకు హెబ్రీ పత్రిక వ్రాయబడింది.

విశ్వాసహీనత నుండి తప్పించుకోవడానికి వారు ఏం చేశారు? వారు ఒకరినొకరు ప్రోత్సాహపరుచుకోవడం ద్వారా ప్రారంభించారు (చూడు హెబ్రీయులకు 3:12, 13; 10:24, 25) అయితే అంతములో ప్రతి క్రైస్తవుడు కూడ తాను విశ్వాసిగానే మిగిలియుండునట్లు చూచుకోవాలి. ఇది ఎలా జరుగుతుంది? ఈ ప్రశ్నకు సమాధానం హెబ్రీయులకు 12వ అధ్యాయం ఇస్తుంది. క్రైస్తవులముగా మనం స్థిరంగా పట్టుకొని యుండాలి.

### ఓర్పు లేదా సహనాన్ని కలిగియుండాలి

మొదటిగా, స్థిరమైయుండుటకు మనకు ఓర్పు అవసరం. (చదవండి హెబ్రీయులకు 12:1, 2ఎ.) హెబ్రీయులకు 11వ అధ్యాయములో మనం కొంతమంది విశ్వాస వీరుల గురించి చదివాము 12:1లో చెప్పబడినట్లుగా వీరు సాక్షి సమూహము ఆవరించి మేఘమువలెనున్నారు. వారు ఎలా సాక్షులుగానున్నారు? వారు ఇది వరకే తమ పరుగును ముగించారు. విపత్కర పరిస్థితుల్లోనూ తమ పరుగును ముగించి దీనిని ముగించడం సాధ్యమే అని మనకు సాక్ష్యమిస్తున్నారు. వారి మాదిరిని బట్టి, ఇది సాధ్యం అని తెలుసుకుని మనముందు ఏముందో దాని గురించి మనం ఆలోచించాలి!

వారి మాదిరిని మనం ఎలా అనుసరించగలము? మన పాప భారమును తొలగించుకుని, పరుగెత్తడం ద్వారా! మనం విజయవంతముగా ఎలా పరుగెత్తగలము? “ఓపికతో” లేదా (KJV) “సహనముతో” (NASB) లేక “పట్టుదలతో” (RSV) పరుగెత్తడం ద్వారా! క్రైస్తవ జీవితం పరుగుపందెం లాంటిది. ఇందులో ఎలా గెలువగలం? మనం అలా పరుగెత్తుతూనే

ఉండాలి, ప్రయత్నిస్తూనే ఉండాలి.

క్రైస్తవ జీవితం యొక్క రహస్యం ఏమిటి? గొప్ప తలాంతా? లోతైన "ఆత్మీయతా"? కాదు. ముందుకు కొనసాగడం. దినదినము దేవుడు చేయమన్న దానిని చేయడమే? క్రైస్తవునిగా ఉండాలంటే, తట్టుకొని ఉండాలి. ఎంతటి విపత్తులు వచ్చినా నిలబడాలి.

## మీ దృష్టిని యేసుపై ఉంచండి

రెండవదిగా, స్థిరులైయుండుటకు మన నేత్రాలను యేసుపైనే ఉంచాలి. హెబ్రీయులకు 12:2బి-4 యొక్క సందేశం ప్రత్యేకించి తమ విశ్వాసం నిమిత్తం హింసను ఎదుర్కొంటున్న వారిని గురించే! మన నేత్రాలు యేసు మీదనే కేంద్రీకృతమైయుండాలి. ఎందుకంటే ఆయన ఎంతగా హింసింపబడినను, తన తండ్రికి నమ్మకస్థుడైయున్నాడు. ఆయన "సిలువను సహించి, అవమానమును ఎదుర్కొన్నను," పాపం మాత్రం చేయలేదు. తన శ్రమ ద్వారా ఆయన ఇతరులకు రక్షణను, ఆయనకు దేవుని నుండి ఘనతను ప్రతిఫలంగా పొందాడు.

యేసుని మాదిరిని అనుసరించడంలో విలువ ఉంది. ఈ పాఠకులు ఒకప్పుడు హింసను ఎదుర్కొన్నారు (10:32-34). బహుశా ఇతర క్రొత్త నిబంధన విశ్వాసులవలె వారు "ఆరోపణలను" ఎదుర్కొని యుండవచ్చు (అపొస్తలుల కార్యములు 28:22). వారి విశ్వాసమును బట్టి వారింకను తమ రక్తాన్ని కార్చవలసిన అగత్యత ఏర్పడలేదు కానీ, ఆ హింస అలాగే కొనసాగితే, వారిలో కొందరు హతసాక్షులు కావచ్చు. వారు యేసును అనుసరించగలిగితే, నిత్యత్వములో క్రీస్తు మహిమయందు పాలుపొందే నిరీక్షణ ద్వారా వారు అగ్నిలోకూడ నమ్మకస్థులైయుండి బలమునొందుతారు.

మనము కూడ, సవాళ్ళు ఎదురయినప్పుడు యేసు మీద లక్ష్యముంచి నమ్మకస్థులుగా మిగిలిపోవాలి. మీ సమస్య హింస అయినా, శోధన అయినా ఏదయినను, దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు, మానవాళిని రక్షించుటకు యేసు ఎదుర్కొన్న హింస కంటే అధికమైనది కాదు. మీ మనసును ఆయన పై ఉంచండి అప్పుడు మీరు స్థిరులవుతారు.

## దేవుడు తన పిల్లలను క్రమశిక్షణ చేస్తాడని గుర్తుంచుకోండి

మూడవదిగా, స్థిరులైయుండుటకు దేవుడు తన పిల్లలను క్రమశిక్షణ చేస్తాడని గుర్తుంచుకోండి (చదవండి హెబ్రీయులకు 12:5-11). హెబ్రీ పత్రిక యొక్క మొదటి పాఠకులు కష్టములను. ఆఖరికి హింసనూ ఎదుర్కొన్నారు. వారి యొక్క ఈ అనుభవములన్నియూ దేవుడు వారిని శిక్షణలో పెడుతున్నవేనని ఈ వాక్యభాగంలో గ్రంథకర్త ప్రోత్సహిస్తున్నాడు. ఈ శిక్షణను అంగీకరించుటకు నాలుగు కారణాలను అతడు ఇస్తున్నాడు:

(1) శిక్ష అనేది దేవుని ప్రేమకు సూచన, "ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించును" (12:6).

(2) శిక్ష అనేది కుమారత్వమునకు సూచన; "శిక్షను నొందనివాడు దేవుని కుమారుడు కాడు" (12:7, 8).

(3) వారు ఈ లోక సంబంధ తండ్రుల శిక్షను అంగీకరించారు గనుక వారికంటే ఎక్కువగా వారికి ఏది మంచిదో దాన్ని దేవుడు చేస్తాడు కాబట్టి దేవుని శిక్షను వారు అంగీకరించాలి (12:9, 10).

(4) శిక్ష అనేది ప్రజలకు మేలు చేస్తుంది. వారు "తన పరిశుద్ధతలో పాలుపొందవలెనని" (12:10) దానిని దేవుడు తన పిల్లలకు యిస్తాడు. "తగిన కాలములో అది నీతియను సమాధానకరమైన" ఫలమిచ్చును (12:11).

మన ప్రమేయం లేకుండగానే, మన తప్పు లేకుండగానే మనకు ఏదయినా చెడు అనుభవం ఎదురయినప్పుడు మనలను మరింత ఉన్నతులనుగా చేయడానికే దేవుడు వాటిని అనుమతించాడని మనం గ్రహించాలి. నిజానికి మన జీవితంలోని దుఃఖం, భారం, హింస ద్వారా మనం దేవుని చిత్తాన్ని అంగీకరిస్తాము. అలాగే, ఇతరుల బాధను మరింతగా అర్థం చేసుకోగలం. మన బాధలకు దేవుడు మనలన శిక్షించు విధానముగా, మనం ఎదుగుటకు సహకరించేవిగా మనం భావించినప్పుడు అవి వచ్చినను, మనం విశ్వాసంలో స్థిరులమై యుంటాము.

## మన నిశ్చయతను బలపరచడం

నాల్గవదిగా, స్థిరులమై యుండుటకు మన నిశ్చయతను మనం బలపరుచుకోవాలి (చదవండి హెబ్రీయులకు 12:12-17.) నాకు 12:12 అంటే ఎంతో ఇష్టం. ఎందుకంటే నా ఆత్మీయ భావనను ఇది కొన్నిసార్లు తెలియజేస్తుంది. నేను సందేహపడువాడిని కాను. ఆందోళన పడువాడిని కాను. నేను మూర్ఖంగాను, కోపంగాను, మృతుడను అన్నట్లుగాను ఉండను; నేను ఒక్కోసారి కృంగినట్లుంటాను. ఆత్మీయంగా చెప్పాలంటే, "వడలిన చేతులు, సడలిన మోకాళ్ళు" గలవానిగా ఉంటాను. మీరు ఎప్పుడయినా అలా అనుకున్నారా?

దీని గురించి మనం ఏం చేయాలి? "వడలిన చేతులను, సడలిన మోకాళ్ళను బలపరచుడి" అని హెబ్రీయులకు 12:12 చెప్తుంది. మరో మాటలో చెప్పాలంటే, క్రైస్తవులుగా ఉండాలన్న మీ నిశ్చయతను బలపరచండి. బలంగా ఉండండి. "ఇప్పటినుండి నేను బలవంతుడిగా నుంటాను. ఇప్పటినుండి నా జీవితాన్నే దేవునికి సమర్పించి జీవిస్తాను" అన్న నిశ్చయతను మనం అందరం చేయాలి.

దేవున్ని అనుసరించాలన్న తీర్మానాన్ని మీరు చేయగలిగితే, దాని వెంబడి చేయగలిగిన ప్రయత్నం గురించి ఈ భాగం చెప్తుంది. (1) మనం మనుష్యులందరితోనూ సమాధానముగా నుండుటకు ప్రయత్నించాలి. (2) అందరితోనూ "పరిశుద్ధత" కలిగియుండుటకు ప్రయత్నించాలి. (3) మన స్వార్థమును ఎవరునూ పాడుచేయకుండా మనలో – "చేదైన వేరు" – ఏదియు మొలవకుండా ఉండునట్లు మనం చూసుకోవాలి. (4) అనైతికను దూరం చేయాలి. (5) ఏశావు వలె తాత్కాలిక ప్రయోజనాల కోసం నిత్యత్వ ఆశీర్వాదములను అమ్ముకోవడం వంటివి చేయకూడదు. యేసు క్రీస్తు నందు నమ్మకస్థులమై యుండుటకు మనకు అవసరమైనది దానికి తగ్గ తీర్మానమొక్కటే!

జీవితంలో విజయవంతమైనవారు అధిక తలాంతులను లేదా గొప్ప జ్ఞానముగలవారే అయ్యుండక్కర్లేదన్న విషయాన్ని మీరు గమనించారా? కాలేజీ ఉపాధ్యాయుడిగా నేను దీన్ని గమనించేవాడిని – పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు చివరిలో మంచి గ్రేడులను సాధించలేకపోయేవారు. పరీక్షలలో మామూలు మార్కులు తెచ్చుకున్నవారు బాగా కష్టపడి మంచి గ్రేడులను పొందేవారు. వారు కళాశాలలో విజయాలు కావలెనని నిశ్చయించుకున్నారు. వారు దాన్ని సాధించారు. ఆత్మీయ జీవితంలోనూ మీరు విజయవంతులు

కావాలంటే దేవుని చిత్తాన్ని చేయుటకు తీర్మానించుకోవాలి – అదొక్కటి చాలు!

## మన ఘనమైన ఆధిక్యతలను గుర్తు తెచ్చుకోండి

ఐదవదిగా, మనం విశ్వాసంలో స్థిరులమై యుండాలాంటే, మన ఘనమైన ఆధిక్యతలను గుర్తు తెచ్చుకోవాలి. పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనల మధ్యగల తేడాను హెబ్రీయులకు 12:18–29 తెలియజేస్తుంది. "స్పృశించి తెలుసుకోవడం, మండుచున్నది, గాడాంధకారముగా" వివరించబడిన దానిని, గ్రంథకర్త సీనాయి పర్వతం మీద ధర్మశాస్త్రమును ఇవ్వడమును గురించి చెప్తున్నారు. (చూడు నిర్గమకాండము 19; 20; ద్వితీయోపదేశకాండము 4; 5.) "మీరు అట్టిదానికి వచ్చియుండలేదు" అని అతడు చెప్తున్నాడు. మరో మాటలో చెప్పాలంటే, మనము ఆ నిబంధనలో పాలు పొందడం లేదు ఆ నిబంధనకు లోబడి లేము.

అయితే మరి మనం దేని యొద్దకు వచ్చాము? దీని గురించి ఆలోచించండి: "సీయోనను కొండకును జీవము గల దేవుని పట్టణమునకు ... పరలోకపు యెరూషలేమునకు ... వేవేల కొలది దూతల యొద్దకు ... పరలోకమందు వ్రాయబడియున్న జ్యేష్ఠుల సంఘమునకును, ... వారి మహోత్సవమునకును ... అందరి న్యాయాధిపతియైన దేవుని యొద్దకును ... సంపూర్ణ సిద్ధి పొందిన నీతిమంతుల ఆత్మల యొద్దకును ... యేసు నొద్దకును ... శ్రేష్ఠముగ పలుకు ప్రోక్షణ రక్తమునకును" మనం వచ్చియున్నాము.

చలింప చేయబడునని మరియు బొత్తిగా తీసివేయబడునవి వాటి సమయంలో పాత నిబంధనకు మరియు క్రొత్త నిబంధనకు మధ్యగల ఒక తేడా ఇయ్యబడింది. క్రొత్త నిబంధనలోనయితే "ఈ రాజ్యము నిశ్చలమైనదైయుంది" (12:28). ఈ చిహ్నాత్వంలోని మూడు లక్షణాలు పాఠకులను మెప్పించియుంచాము:

(1) *ధర్మశాస్త్రమునకు లోబడినవారి కంటే వీరు ఎంత శ్రేష్ఠులుగా ఉన్నారన్న విషయం.* ఆ విధానములోనయితే ప్రజలు, దేవుడు ఉంటున్న ప్రాంతమును సమీపించలేకపోయారు. ఇందుకు భిన్నంగా ఈ విధానములో ప్రజలు ఈ పాఠకులు దేవున్ని సమీపించగలరు. పరలోకపు సైన్య సమూహమును సమీపించగలరు.

(2) *వారికి ఉన్న ఆధిక్యతలను బట్టి.* వారు ఈ లోకములోనున్నారు, అదే విషయంలో వారు మరియొక లోకమైన దేవుని నివాసములో కూడ భాగస్థులైయున్నారు. వారు ఈ రోజున నివసిస్తున్న క్రైస్తవులతోనూ, గతించిన నీతిమంతులతోనూ, వారిని రక్షించిన రక్తముతోనూ, వారిని వెలపెట్టికొన్న ప్రభువునితోను, వారిని తీర్పు తీర్చు దేవునితోనూ, సమస్త దేవతల సమూహముతోను వారు భాగస్తులైయున్నారు. మనం పరలోకంలో భాగస్థులమవడానికి ఇంకా నిరీక్షించాల్సిన అవసరం లేదు.

(3) *పాత నిబంధన తాత్కాలికమైనదైతే, క్రొత్త నిబంధన శాశ్వతమైనది!* "ఆ రెండవ దానిని స్థిరపరుచుటకు మొదటిదానిని కొట్టివేయుచున్నాడు ..." అని 10:9లో చూస్తున్నాము. యేసు శాశ్వత కాలము యాజకత్వము చేయనున్నాడు (7:24). ధర్మశాస్త్రం కొట్టివేయబడిం దనుటకు హెబ్రీ పత్రికలో మనకు "పాత," "క్రొత్త," "పూర్వపు," "శ్రేష్ఠమైన" అను పదములు కనబడుతుంటాయి.

దీన్ని చూచిన పాఠకులు, ఇంతటి ఆశీర్వాదమును పొందుకుంటున్నందుకు యేసును ప్రతిరోజు అనుసరించుటకు గట్టిగా తీర్మానించుకొనియుంటారనే చెప్పాలి. ఆ

సందేశం వారిని చేరకపోయినను ఒక విషయాన్ని మాత్రం స్పష్టం చేస్తున్నాడు – గొప్ప ఆశీర్వాదములతో పాటు గొప్ప బాధ్యతలూ ఉంటాయి. క్రైస్తవులముగా మనకు ఎంత ఘనమైన ఆధిక్యతలున్నాయో అలాగే దేవుని చిత్తాన్ని చేయలేకపోతే అంత గొప్ప శిక్షావిధి మనకుంటుందని జ్ఞాపకముంచుకోవాలి: "పరలోకమునుండి బుద్ధిచెప్పుచున్నవానిని విసర్జించు మనము తప్పించుకొనలేము"; "ఏలయనగా ఆయన దహించు అగ్నియైయున్నాడు" (12:25, 29). ఘనమైన ఆశీర్వాదములను, ఆధిక్యతలను పొందుకుంటున్నామంటే దాని అర్థము వాటిని నిర్లక్ష్యం చేస్తే మరింత ఘనమైన శిక్షావిధిని మనం పొందుకుంటాము! (2:1–3; 10:28, 29 కూడ చూడు.)

మనం అధిక ఆశీర్వాదములను పొందుకుంటున్నామన్న భావన దేవుని చిత్తాన్ని నెరవేర్చేందుకు మనలను మరింతగా పురికొల్పేదిగా ఉండాలి. అలాగే ఆయన ఇచ్చే ఆశీర్వాదములకు కృతజ్ఞులమై లేకపోవడం కూడ కఠిన శిక్షకు మనలను గురిచేస్తుంది.

## ముగింపు

రాబోవు కాలంలో మనం తప్పిపోకుండా ఉండడానికి మనకు ఏది సహాయపడుతుంది? మనం ఎలా స్థిరులమైయుండాలి? ఈ విషయాలు మనకు సహాయపడతాయి: స్థిరత్వమును అభివృద్ధి చేసుకోవాలి, యేసు మీదనే దృష్టియుంచాలి; దేవుడు తన పిల్లలను శిక్షిస్తాడని గుర్తుంచుకోవాలి. దేవున్ని నమ్మకత్వముగా సేవించుటకు నిశ్చయించుకోవాలి. క్రైస్తవులముగా మన ఆధిక్యతలను గుర్తుంచుకోవాలి. చివరిగా, మనం నమ్మకస్థులమై ఉండాలా ఉండకూడదా అన్న విషయాన్ని నిర్ణయంచేసుకోవడం మన చేతుల్లోనే ఉందన్న సంగతిని గ్రహించండి. మన యొక్క నమ్మకత్వం సంఘముపై సంఘ పెద్దలపై, డీకనుల మీద, బోధకుల మీద, వాక్యోపదేశకుల మీద గాని లేదా మన తలిదండ్రులమీద గాని ఆధారపడియుండదని గుర్తుంచుకోండి. అది మనందరి మీద వ్యక్తిగతంగా ఆధారపడియుంటుంది.

క్రైస్తవులుగా మనం విజయులము కావాలంటే, ఒకానొక సందర్భంలో Don Morris చేసుకున్న తీర్మానంవంటి తీర్మానం మనకు ఉండాలి. నేనా కథను చదివాను అబిలేన్ క్రిస్టియన్ కాంపస్‌లో ఒక విషయమై వివాదం తలెత్తి గందరగోళంగా ఉందప్పుడు, బ్రదర్ Morris అప్పుడు కాలేజి ప్రసిడెంట్‌గా ఉన్నాడు, ఆ సమయంలో ఆ విషయమై తీసుకోవాల్సిన తన నిర్ణయం గురించి ఆరాధనలో యిలా చెప్పాడు, తన తీర్పును చెప్పాక, అతడు యిలా స్పందించాడు: "కాలేజి యొక్క యాజమాన్యం, సిబ్బంది. విద్యార్థులు న్యాయం వైపు ఉంటే, నేనూ వారితో పాటు ఉంటాను. ఒకవేళ కాలేజి విద్యార్థులు న్యాయం వైపు మొగ్గు చూపకుండా ఉంటే, యాజమాన్యం మరియు సిబ్బంది న్యాయం కోసం నిలబడితే నేను వారికి తోడుగా నిలుస్తాను. ఒకవేళ విద్యార్థులు, సిబ్బంది న్యాయం వైపు నిలువకుండా ఉండి యాజమాన్యం ఒక్కటే న్యాయం వైపు ఉంటే, నేనూ వారితో పాటు నిలుస్తాను. కానీ కాలేజి యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు అందరూ న్యాయానికి వ్యతిరేకంగా ఉంటే, నేను ఒక్కడ్నే న్యాయం కోసం నిలబడతాను."

నీవు అలాంటి తీర్మానం పంచుకోగలవా? న్యాయంకోసం నీవు ఒక్కడివే నిలబడాల్సివచ్చినా నీవు నిలబడగలవా? సంఘము, భయంకరమైన అగ్నివంటి శత్రువును ఎదుర్కొంటున్న మహా సైన్యము వంటిది. నీ చుట్టునున్న సోదర సోదరీలు భయపడి, తప్పిపోతున్నారు, శత్రువును

చూసి పారిపోతున్నారు. నీవు కూడా అలాగే చేస్తావా? లేక విశ్వాసంతో స్థిరముగా నుండి పోరాడతావా?